## మాజీమంత్రిని కలిసిన గుమ్మడిదల నేతలు

మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన గుమ్మడిదల మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, ఫిబ్రవరి 2 : గుమ్మడిదల బల్దియాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాజీ మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఆదివారం ఆయన స్వగృహంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డితో పాటు బోజిరెడ్డి, సంతోష్‌రెడ్డి స్థానిక నాయకులతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వచ్చేస్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించినట్లు తెలిపారు.

## బొల్లారం మున్సిపాలిటీ సందర్శన

ప్రత్యేక అధికారిని స్వాగతిస్తున్న మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి

జిన్నారం, ఫిబ్రవరి 2 : బొల్లారం మున్సిపాలిటీని కే.పాల్గున్‌కుమార్ ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. బొల్లారం మున్సిపాలిటీలో జరుగుతన్న రోడ్లు, డ్రైనేజీ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ కమిషన్ మధుసూదన్‌రెడ్డి,ఆర్‌వో నర్సింహులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కండేయకు నివాళి

గుమ్మడిదలలో మార్కండేయ జయంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల,ఫిబ్రవరి 2: మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలీ సంఘం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించింది. ఆదివారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ముఖఅతిథిగా హాజరై నివాళులర్పించారు. వారి తపస్సు, ప్రజలకు అందించిన ఆధ్యాత్మిక సందేశాలు నేటికి కొనియాడుతున్నాయన్నారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మేకల యాదగిరి, డాక్టర్ ఆనంద్, కత్తుల రమేశ్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 2 : పూర్వ విద్యార్థులందరినీ ఒక చోటికి చేర్చే మహత్తర కార్యక్రమానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు శ్రీకారం చూట్టారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన సన్నాహక సమావేశం ఆదివారం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రద్దానందం మాట్లాడుతూ నూతన ఒరవడికి నాంది పలకాలని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తలపెట్టామన్నారు. అందరూ భాగస్వామం కావాలని పిలుపునిచ్చారు.

## దివ్యాంగుడి కుటుంబం ఔదార్యం

దివ్యాంగులకు బ్యాటరీ వీల్‌చైర్‌ను అందజేస్తున్న కుటుంబీకులు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 2 : దివ్యాంగ కుమారుడు మృతి చెందటంతో అతడు వాడుతున్న బ్యాటరీ వీల్‌చైర్‌ను మరో దివ్యాంగుడికి అందజేసి ఔదార్యాన్ని చాటారు. ఆదివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ కార్యాలయం వద్ద తెల్లాపూర్ గ్రామానికి చెందిన రేహాన్‌కు బ్యాటరీ వీల్‌చైర్‌ను అందజేశారు. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలం గంగ్వాడ గ్రామానికి చెందిన నాగరత్నంగౌడ్ కుమారుడు శివ దివ్యాంగుడు. శివ ఇటీవల మృతి చెందాడు. అతడి జ్ఞాపకార్థంగా వదిలివెళ్లిన బ్యాటరీ వీల్‌చైర్‌ను మరో దివ్యాంగుడికి ఇచ్చేందుకు నాగరత్నంగౌడ్ కుటుంబం నిర్ణయించి రవికుమార్‌కు విషయం తెలిపారు. స్పందించిన రవికుమార్ బ్యాటరీ వీల్‌చైర్ అవసరమైన రేహాన్‌కు అందించారు. ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగారి మహేశ్, కర్ల జ్యోతి, బాపు వెంకన్న, కంచిగారి శ్రీనివాస్, వెంకోబా, ముక్తార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన బైక్ చోరీ

జిన్నారం, ఫిబ్రవరి 2 : జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామశివారులో పార్క్ చేసిన బైక్ చోరీకి గురైంది. వివరాల్లోకి వెళితే.. ఊట్ల గ్రామానికి చెందిన మంగళి ఆంజనేయులు ఆదివారం ఉదయం తప ఫ్యాషన్ కట్టింగ్ షాప్ పక్కన బైక్‌ను పార్కింగ్ చేశాడు. 11 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి బైక్‌ను చోరీ చేశాడు. బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్‌ను ఆశ్రచించి ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు. జిన్నారం నుంచి జంగంపేట వైపు బైక్‌పై వెళ్తున్నట్లు దృశ్యాలను సీసీ కెమెరాలో నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# శనగ సాగు లాభదాయకం

- ఏపుగా పెరిగిన పంట
- సకాలంలో కురిసిన వర్షాలు
- సంరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు

హద్నూర్ గ్రామ శివారులో రైతులు సాగు చేసిన శనగ పంట

జహీరాబాద్, ఫిబ్రవరి 2 : యాసంగి ఆరుతడి పంటల్లో ప్రధానమైన శనగను జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో అధికంగా సాగుచేస్తున్నారు. మార్కెట్‌లో శనగ ఉత్పత్తులకు డిమాండ్ ఉండడంతో, తక్కువ పెట్టుబడి, నీటి వనరులు లేకున్నా పండుతుండటంతో చాలా మంది రైతులు శనగ వైపు దృష్టి సారించారు. వానకాలంలో సాగు చేసిన సోయా, మినుము, మొక్కజొన్న, పెసర వంటి పంటలు కోసిన వెంటనే, తడిగా ఉన్న వ్యవసాయ భూముల్లో రైతులు శనగ విత్తనాలు వేశారు. ఈఏడు జహీరాబాద్ నియోజకవర్గంలో 12 వేల ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారు. శనగ వేసిన తర్వాత భూమిలో తడి ఉంటే చాలు విత్తనం మొలకెత్తుంది. అనంతరం వాతావరణంలో ఉండే మంచు, నీటి బిందువులను గ్రహించి పంట ఏపుగా పెరుగుతుంది. యాసంగి సాగు చేయడం సులువుగా ఉండడంతో పాటు ఈ ఏడాది అనుకున్న వర్షాలు కురవడంతో చాలా మంది రైతులు శనగ పంటను పండించారు. నియోజకవర్గంలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో యాసంగిలో శనగ పంట విస్తీర్ణం పెరిగింది.

**12వేల ఎకరాల్లో శనగ సాగు..**

ఈ సంవత్సరం జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల పరిధిలోని గ్రామాల్లో దాదాపు 12వేల ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేశారు. ప్రభుత్వం యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తెలపడంతో ముందుగానే నియోజకవర్గంలో చాలా మంది రైతులు పంటను సాగు చేశారు. వర్షాకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురవడంతో యాసంగిలో శనగ పంటను విత్తుకునేందుకు భూములు అనుకూలంగా మారాయి. దీంతో ఆయా మండలాల పరిధిలోని నల్లరేగడి ఉన్న గ్రామాల్లో రైతులు శనగ పంటను సాగు చేశారు.

**మార్కెట్‌లో భలే డిమాండ్**

శనగ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. శనగలతో పాటు, మార్కెట్‌లో శనగ పప్పు, శనగ పిండి, పుట్నాలకు గిరాకీ బాగున్నది. దీంతో రైతులు పండించిన శనగ మంచి ధర పలుకుతున్నది. శనగ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది రైతులు యాసంగిలో సాగు చేసేందుకు అసక్తి చూపారు.

**అన్నదాత హర్షం..**

యాసంగి సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న శనగ పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి రిబ్బలు కట్టి, పూత, కాత దశలో ఉన్నది. శనగ పంటకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతులు సంతోషపడుతున్నారు. ప్రస్తుతం సాగు భూముల్లో సరైన తేమ ఉండడంతో శనగ పంట ఏపుగా పెరుగుతున్నదని, గతేడాది కంటే ఈయేడు అధిక దిగుబడులు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి..

సస్య రక్షణ చర్యలతోనే శనగ పంట అధిగ దిగుబడి సాధించవచ్చు. ముఖ్యంగా శనగ పంటకు తామర పురుగు, పేను బంక, పచ్చ దోమ, ఆకుముడత, లద్దె పురుగుతో పాటు వివిధ తెగుళ్లు వస్తాయి. తెగుళ్లను పరిశీలిస్తూ, సస్యరక్షణచ చర్యలు తీసుకోవాలి. జిప్సం ఎరువులను సకాలంలో పంటకు అందించాలి. దీంతో అధిక దిగుబడితో పాటు, నాణ్యమైన పంట సొంతమవుతుంది. కలుపు తీశాక పూత దశలో ఉన్నప్పుడు జిప్సం ఎరువును వెదజల్లితే ఊడలు ధృడంగా వచ్చి అధిక ఊడలతో దిగుబడి పెరుగుతుంది.

-లావణ్య, మండల వ్యవసాయాధికారి, జహీరాబాద్

## ఘనంగా గుండుమల్లన్న జాతర

- జాతరలో పాల్గొన్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

గుండుమల్లన్న స్వామివారి పూజల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 2: పెద్దకంజర్ల గ్రామ పరిధిలో భ్రమరాంబిక సహిత మల్లికార్జున (గుండు మల్లన్న) జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం కార్పొన్ బీఆర్ఎస్ సెగ్మెంట్ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై మల్లన్నకు పూజలు చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి, జాతర కమిటీ తలసానిని ఘనంగా సత్కరించింది. దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని తలసాని ప్రారంభించారు. శేఖర్‌రెడ్డి, ఆయన కుటుంబం సొంత నిధులతో కల్యాణ మండపం షెడ్డును నిర్మించింది. వివాహాలు, ఇతర భక్తిపూరితమైన కార్యక్రమాలకు షెడ్ ఇస్తారని నిర్వాహకులు తెలుపగా తలసాని వారిని అభినందించారు. మల్లారెడ్డి, ఆర్సీపురం కార్పొరేటర్ పుష్పానగేశ్, జంగయ్య, జంగారెడ్డి, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌చార్జి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి చేయుత

కోహీర్, ఫిబ్రవరి 2 : ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సహేతుకమైందని సజ్జాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కవేలిలో లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు కార్యక్రమానికి మద్దతుగా 100 డప్పుల కొనుగోలు కోసం రూ. 50 వేలను విరాళమిచ్చారు. 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు. వెయ్యి గొంతుకలు కార్యక్రమానికి తమకు మద్దతుగా రూ.50 వేలను అందించినందుకు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాజీ జడ్పీటీసీ రాందాస్, మాజీ ఎంపీటీసీలు మల్లన్నపాటిల్, జ్ఞానరత్నం, అశోక్, మాజీ సర్పంచ్ రామయ్య, రామలింగారెడ్డి, సంపత్‌కుమార్, అనిల్‌కుమార్, చంద్రప్ప, రవికుమార్, ముల్తానీ, వినోద్ కుమార్ రాథోడ్, సునీల్, ఎక్బాల్, సమ్మయ్య, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇస్నాపూర్‌లో వసంతపంచమి

పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 2: ఇస్నాపూర్‌లో వసంత పంచమినని పురస్కరించుకొని పూజలు ఘనంగా జరిపారు. ఆదివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో వసంత పంచమి సందర్భంగా జై మా శ్రీవల్లి కమిటీ ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజ ఏర్పాటు చేశారు. ఈ పూజకు బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ జై మా శ్రీవల్లి కమిటీ సరస్వతీదేవి పూజ లు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 24గంటల పాటు అఖం డ హరి కీర్తన పెట్టడం శుభదాయకమన్నారు. విద్య, కళలకు తల్లి సరస్వతీదేవి అని గుర్తు చేశారు. దేవి ఆశీస్సులతో విద్యార్థులు చక్కగా చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమలేశ్, అనిల్, ఇంద్ర కుమార్, మనోజ్ కుమార్ పటేల్, విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ బర్త్‌డే..

సంగారెడ్డి జిల్లా కందిలో నిర్వహించిన బీఆర్ఎస్ జాగృతి నాయకుడు మఠం భిక్షపతి కూతురు బర్త్‌డే వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్.

## బీరప్ప ఆలయ ధ్వంసంపై కురుమల ఆగ్రహం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 2 : బీరప్ప ఆలయ ధ్వంసంపై కురుమలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీనగర్ డివిజన్‌లోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో ఉన్న బీరప్ప ఆలయాన్ని ధ్వంసం చేయడంతో ఆదివారం గ్రామ కురుమ సంఘం పెద్దలు కరికె సత్యనారాయణ, తొంట అంజయ్య, ఊరేళ్ల యాదగిరి, కురుమలు ఊరేళ్లరాజు, రాకేశ్‌రాజ్, నర్సింహ, శ్రీను, మహేశ్, లక్ష్మణ్, కార్తిక్ తదితరులు అక్కడికి వెళ్లి పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా కురుమలు ఇక్కడ బీరప్పను కొలుస్తున్నారని, ప్రతి ఏటా స్వామివారికి ప్రత్యేక పూజలు అందిస్తామని పలువురు చెప్పారు. ఈ సందర్భంగా కురుమ సంఘం పెద్దలు సత్యనారాయణ, అంజయ్య మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం దారుణమని, ధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 2 : ఈ నెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్రహం మాదిగ కోరారు. ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం కూడలిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శన గోడ పత్రికను అవిష్కరించారు. డప్పుల కోసం దాతలు మాణయ్య గౌడ్, నామరవి కిరణ్, ప్రవీణ్‌కుమార్, ప్రకాశ్, వంశీరాజ్ ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రాంచందర్, నవీన్, జైరాజ్, పద్మారావు, రవికుమార్, సుకుమార్, శ్రీనివాస్, సునీల్, జీవన్, రాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులు దగ్ధం

బుధేరాలో మిషన్ భగీరథ స్టాక్ యార్డు వద్ద ఎగిసిపడుతున్న మంటలు

మునిపల్లి, ఫిబ్రవరి 2 : మండల పరిధిలోని బుధేరా గ్రామ శివారులో గల మిషన్ భగీరథ స్టాక్ యార్డు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరెగి మిషన్ భగీరథ సామగ్రి సుమారు రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు మాట్లాడుతూ

ఆదివారం మండలంలోని బుధేరా గ్రామ శివారులోని మిషన్ భగీరథ స్టాక్ యార్డు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగి మిషన్ భగీరథ స్టాక్ యార్డ్‌లోని మిషన్ భగీరథ పైపులు,ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. మంటలు మండుతున్న సమయంలోనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించినప్పటికీ ఫైర్ ఇంజన్ వచ్చేసరికే పెద్ద ఎత్తున ఎగిసి పడిన మంటలతో ఫైర్ ఇంజన్ వచ్చే సరికి జరగాల్సిన నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుధేరా మిషన్ భగీరథ స్టాక్ యార్డ్ నుంచే పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, మొగుడంపల్లి ప్రాం తాలకు మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులకు సామగ్రి తరలించనున్నారు. బుధేరా గ్రామ శివారులోని మిషన్ భగీరథ స్టాక్ యార్డులో ఉన్న విలువైన సామగ్రి పూర్తిగా కలిపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు.

**ఆకాశమంత ఎత్తుకు మంటలు..**

మండలంలోని బుధేరా చౌరస్తాలోని మిషన్ భగీరథ స్టాక్ యార్డ్ వద్ద పెద్ద ఎత్తున మంటలు చెలరెగడంతో మంటలు ఆకాశమంత ఎత్తుకు ఎగిసిపోవడంతో పక్కనే ఉన్న ముంబయి జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే ప్రయణీకులు తీవ్ర భయందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా రోడ్డు దగ్గరలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటం,ఆకాశమంత ఎత్తుకు నల్లని పొగలు రావడంతో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు బుధేరాలో ఏం జరుగుతుందో అని భయందోళనకు గురైయ్యరు. బుధేరాలో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో స్థానికులు సంఘటన స్థలానికి చెరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేదు. స్థానికులు అప్రమత్తం కావడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు జరగలేదు.

## విద్యార్థులకు ఎన్‌సీసీ పరీక్ష

కోహీర్, ఫిబ్రవరి 2 : మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో ఆదివారం ఎన్‌సీసీ విద్యార్థులకు ఏ గ్రేడ్ పరీక్షను నిర్వహించారు. జహీరాబాద్‌లోని మహీంద్ర కాలనీ పాఠశాలకు చెందిన 24 మంది, దిగ్వాల్ 35, ఝరాసంగం 52 మంది, కుప్పానగర్ పాఠశాల నుంచి 28 మంది విద్యార్థులు ఎన్‌సీసీ పరీక్ష రాశారు. దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ సరిమల్ తనిఖీ చేశారు. ఉన్నత చదువుల కోసం సీట్ల భర్తీలో విద్యార్థులకు ప్రత్యేక కోటా కింద ఎన్‌సీసీ సర్టిఫికేట్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సుబేదార్ సిద్ధార్థ్, సులన్‌సింగ్, విజేందర్, మురళీధర్‌రెడ్డి, డాక్టర్ వసంతరాజు, ఆయా పాఠశాలల ఎన్‌సీసీ విద్యార్థులు ఉన్నారు.

## దివ్యాంగులు స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకోవాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 2 : దివ్యాంగులు స్వయం ఉపాధి పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల అభివృద్ధి అధికారులు మహేందర్‌రెడ్డి, రాజశేఖర్ సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం చిన్నపాటి వ్యాపారాలకు బ్యాంకు లింకెజీ లేకుండా యూనిట్‌కు రూ. 50 వేలు చొప్పున సబ్సిడీ మంజూరు చేస్తుందన్నారు. అసక్తిగల దివ్యాంగులు, వయోవృద్ధులు http!!tgobmms. cgg. gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సంబంధిత ధృవీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో సంబంధిత శాఖాధికారులకు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 2 : ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపాక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపాకకు చెందిన మర్కంటి ప్రశాంత్ (29) బీఈడీ పూర్తి చేసి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఆదివారం వేకువజామున ప్రశాంత్ తండ్రి గేదె పాల కోసం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా, చింతచెట్టుకు ఉరివేసుకొని ప్రశాంత్ మృతిచెందాడు. కుమారుడి ఫోన్ తనిఖీ చేయగా, ఒక అమ్మాయిని ప్రేమించినట్లు తెలిసింది. ప్రేమించిన అమ్మాయి దక్కకపోవడం వల్లనే కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరాటేలో సత్తా చాటిన సిద్దిపేట విద్యార్థులు

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 2 : హైదరాబాద్ యూసుఫ్ గూడా కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆదివారం జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే పోటీల్లో సిద్దిపేట చెందిన స్పార్క్‌కూంగ్‌పూ విద్యార్థులు సత్తాచాటారు. ప్రథమ, ద్వితియ బహుమతులను గెలుపొందారు.కటాస్ విభాగంలో అభియన్, రిషిచరణ్,అశ్విత్‌రెడ్డి, అశ్రిత, శ్రియన్స్, మహదేవ్, లోకితలు గోల్డ్ మెడల్ అందుకున్నారు. వీరేంద్ర,ఆదిత్యసాయిహర్ష, మోక్ష వైశాలీ, వరుణ్‌తేజ్, తరుణ్‌తేజ్ రిషివర్మ, కృతిక్ కార్తిక్‌రెడ్డి, హిమేందర్, శ్రియాన్స్ పోటీల్లో పాల్గొన్ని బహుమతులు గెలుచుకున్నారని శిక్షకుడు బాలు తెలిపారు.

**IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**CRP No. 2933 of 2024**

Between:
**Smt. Nili Anjali W/o N. Prabhakar** ... Petitioner/Plaintiff
**And**
Smt Kota Venkatamma and others ....Respondents/Defendants

To
1. Kota Basappa S/o Late Ramaiah Aged about: 45 years. Occ: Labour, R/o Near Candamma Temple, Beside Srinivas Theatre Ramachandrapuram Town, Medak Dist **Or At:** Kota Basappa, S/o Late Ramaiah, H.No 6-117/73/3, Sriram Nagar Colony, Beeramguda, Patancheru. Sanga Reddy District
2. Kota Venkatesh, S/o Late Ramaiah Aged about 36 years. Occ: Private Employee, R/o 10-103. Lalitha Nilayam, Srinivas Nagar Colony, Ramachandrapuram Town, Medak Dist **Or At:** Kota Venkatesh, S/o Lata Ramaiah, H. No. 6-3-36/3/1/E, Raghavendranagar Colony, Sadasivapet, Sanga Reddy District. ...Respondents 2&3

Please take notice that the Petitioner herein filed C.R.P..No. 2933 of 2024 on the file of the Hon'ble High Court for the State of Telangana at Hyderabad against the order dated 02.02.2024 in I.A.No.958 of 2018 in O.S.No.21 of 2006 on the file of the Hon'ble Senior Civil Judge-cum-Assistant Sessions Judge filed for amendment to the on boundaries of the suit schedule properties.. Please take notice that you are required to be present before the Hon'ble Court on 05.03.2025 at 10.30 A.M. either in person or through a duly instructed Advocate when the matter is taken up failing which it will be heard in your absence.

By order High Court for the State of Telangana At Hyderabad
**Ms. Pratusha Boppana,** Advocates,
310, 3rd floor, Raghava Ratna Towers,
Chirag Alli Lane, Abids, Hyderabad-500001,
Cell: 7032777209

# అక్రమంగా ఇటుక బట్టీలు

- నిబంధనలు బేఖాతరు
- ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న వ్యాపారులు
- పట్టించుకొని అధికారులు

ఇటుక బట్టీలో అక్రమంగా నిల్వ ఉంచిన కలప

సదాశివపేట, ఫిబ్రవరి 2 : సదాశివపేట మండలంలో అక్రమ ఇటుక బట్టీలు ఇష్టారీతిగా వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీ వ్యాపారులు దందా నిర్వహిస్తున్నారు. ఇటుకలకు పెరుగుతున్న డిమాండ్‌తో ఎక్కడ పడితే అక్కడ పుట్టగొడుగుల్లా బట్టీలు వెలుస్తున్నాయి. ప్రజలు నివసించే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుకలను తయారు చేయాలని ఉన్నా వాటిని వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ పడితే అక్కడ ఇటుకలు తయారు చేయడంతో వాతావరణం కాలుష్యమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

**యథేచ్ఛగా వ్యాపారం..**

మండలంలోని నిజాంపూర్ రోడ్డు, వెల్టూర్ గ్రామాల సమీపంలో ఇటుకల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇటుకల విక్రయాలతో ప్రధానంగా వాణిజ్య పన్నులశాఖ ఎక్కువ ఆదాయం కోల్పోతుంది. సంవత్సరానికి రూ. లక్షల్లో నష్టపోవాల్సివస్తోంది. వ్యాపారులు వ్యాట్ చెల్లించడం కానీ అనుమతులు పొందడం లాంటివి చేయడం లేదు. దీంతో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో గండిపడుతుంది. ఇటుకల తయారీకి మట్టి